క్లుప్తంగా

కరాటేలో ఎన్టీపీసీ విద్యార్థుల ప్రతిభ


విద్యార్థులను అభినందిస్తున్న క్లబ్ సభ్యులు

జ్యోతినగర్: హైదరాబాద్‌లో లిమ్రా గార్డెన్‌లో నిర్వహించిన నేషనల్ లెవెల్ కరాటే–కుంగ్‌ఫూ చాంపియన్‌షిప్–2023 టోర్నమెంట్‌లో రామగుండం ప్రాంతానికి చెందిన జపాన్ షిటోరియో కరాటే స్కూలు విద్యార్థులు పాల్గొని పతకాలు సాధించారు. పతకాలు సాధించిన విద్యార్థులను కోచ్ కరాటే శ్రీనివాస్, జపాన్ షిటోరియా కరాటే స్కూల్ ప్రెసిడెంట్ ఎం.రమేశ్, శ్రీనివాస్, ఎన్టీపీసీ రామగుండం స్పోర్ట్స్ కౌన్సిల్ సెక్రటరీ బాణేష్ రావు, స్పందన క్లబ్ సెక్రటరీ త్రివేది, చిరంజీవి ఆదిత్య, వంశీకృష్ణ అభినందించారు.

ఘనంగా పోచమ్మ బోనాలు


పాల్గొన్న భక్తులు

జూలపల్లి: మండల కేంద్రంలోని కురుమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన బీరన్న కమరావతి, మాంకాళమ్మ ప్రతిష్ఠాపనోత్సవాల్లో భాగంగా శుక్రవారం పోచమ్మ తల్లికి బోనాలు నిర్వహించారు. కార్యక్రమంలో టీపీసీసీ ఉపాధ్యక్షుడు, పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే విజయరమణరావు, కురుమ సంక్షేమ సంఘం అధ్యక్షుడు కోరే శ్రీనివాస్, అమరగొండ ఐలయ్య, చీగుర్ల బీరయ్య, ఒగ్గు మల్లేశం, ఇరుమల్ల రాములు పాల్గొని మొక్కులు చెల్లించారు.

జర్నలిస్టు కుటుంబానికి చేయూత

గోదావరిఖనిటౌన్: సీనియర్ జర్నలిస్టు ఎలిగేటి శంకర్ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా ఆయన కుటుంబానికి స్థానిక పద్మశాలి నాయకులు రూ.30,233, ఎన్టీపీసీ సబ్ ఇంజనీర్ పల్లెర్ల సత్యనారాయణ తన సోదరుడు సంపత్ రూ.40వేలు అందజేశారు. దాతలకు ఎలిగేటి శంకర్ కుటుంబ సభ్యులు, జర్నలిస్టు మాటేటి శంకర్ కృతజ్ఞతలు తెలిపారు.

ఆర్థికసాయం అందజేత


నగదు అందజేస్తున్న గోనె ప్రకాశ్‌రావు

ఓదెల: మండలంలోని నాంసానిపల్లె, కొలనూర్ గ్రామాల్లో ఇటీవల నూనె రాకేశ్(22), విలేకరి సామ లింగమూర్తి(45) చనిపోగా వారి కుటుంబ సభ్యులకు పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే గోనె ప్రకాశ్‌రావు ప్రజాహిత కార్యక్రమం ఆధ్వర్యంలో రూ25వేల చొప్పున నగదు శుక్రవారం అందజేశారు. జెడ్పీటీసీ గంట రాములుయాదవ్, పెద్దపల్లి మాజీ ఎంపీపీలు సి.సత్యనారాయణరెడ్డి, వేముల రామ్మూర్తి ఉన్నారు.

ఆలయానికి మైక్‌సెట్ అందజేత

కాల్వశ్రీరాంపూర్: కాల్వశ్రీరాంపూర్‌లోని శ్రీభక్తమార్కండేయ ఆలయానికి ఏగోళపు కుమార్ గౌడ్ ట్రస్ట్ చైర్మన్ బీజేపీ నాయకుడు సదయ్య గౌడ్ శుక్రవారం మైక్‌సెట్ అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ ఆడెపు శ్రీదేవి, నాయకులు గోలి సుధాకర్, సబ్బని రాజమల్లు, రాజు, శ్రీకాంత్, శంకర్, రాజయ్య, శ్రీనివాస్, కుమార్, నరేశ్, మహేశ్, రమణయ్య, సంతోష్, సతీశ్, సదానందం పాల్గొన్నారు.

హజ్‌యాత్ర వెళ్లేవారికి సన్మానం


సన్మానిస్తున్న సభ్యులు

యైటింక్లయిన్‌కాలనీ: యైటింక్లయిన్‌కాలనీలోని జామా మసీద్ ఆవరణలో శుక్రవారం హజ్ యాత్రకు వెళ్తున్న ముస్లింలను మసీద్ కమిటీ సభ్యులు సన్మానించారు. షకీల్, మహమ్మద్ ఇస్మాయిల్, మహమ్మద్ అలీ, ఎండీ సిరాజుద్దీన్ అజీమ్, హబీబ్ పాల్గొన్నారు.

రేపు కుమ్మరికుంటలో గో కల్యాణం

జూలపల్లి: మండలంలోని కుమ్మరికుంటలో ఏరువాక పౌర్ణమిని పురస్కరించుకొని రైతులతో కలిసి ఆదివారం గోకల్యాణం నిర్వహించనున్నట్లు నిర్వాహకులు మంద మల్లేశం, తమ్మడవేని మధుకర్ తెలిపారు. కార్యక్రమంలో గోసంతతికి, భూమికి, రైతులకు గల సంబంధాలను వివరించనున్నట్లు చెప్పారు.

వైభవంగా ఆవిర్భావ వేడుకలు


మంథని : ఆవిర్భావ వేడుకల్లో జెడ్పీచైర్మన్ మధు


సుల్తానాబాద్‌లో జెండా వందనం..


రామగుండం: పతాకావిష్కరణ చేస్తున్న ఎంపీపీ


యైటింక్లయిన్‌కాలనీ: టూటౌన్ పోలీస్ స్టేషన్‌లో..


కమాన్‌పూర్‌లో బీఆర్‌ఎస్ పార్టీ శ్రేణులు


ఓదెల మండల పరిషత్ కార్యాలయంలో..


జ్యోతినగర్: జెండా ఆవిష్కరిస్తున్న నాయకులు


ఎలిగేడు మండలం ధూళికట్టలో..


కాల్వశ్రీరాంపూర్ తహసీల్దార్ కార్యాలయంలో..

జిల్లావ్యాప్తంగా రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా దశాబ్ది ఉత్సవాలు శుక్రవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ప్రభుత్వ, ప్రయివేటు కార్యాలయాలపై, పాఠశాలలు, మున్సిపల్ కార్యాలయాలు, పోలీస్ స్టేషన్లలో, ఎంపీడీవో కార్యాలయాల్లో అధికారులు, ప్రజాప్రతినిధులు జాతీయ జెండా ఎగురవేశారు. అమరవీరుల స్తూపం వద్ద, తెలంగాణ సిద్ధాంత కర్త ప్రొఫెసర్ జయశంకర్ సార్ విగ్రహం వద్ద నివాళి అర్పించారు. – సాక్షి నెట్‌వర్క్

దహన సంస్కారాలకు తిప్పలు

- శ్మశానవాటికలో వసతులు కరువు
- కర్మ కార్యక్రమాల నిర్వహణకు ప్రజల ఇక్కట్లు


పట్టణంలోని హిందూ శ్మశాన వాటిక

రామగుండం: పట్టణ పరిధిలో సుమారు 20వేల జనాభాకు ఉన్న ఏకైక హిందూ శ్మశానవాటిక అభివృద్ధికి నోచుకోకపోవడంపై పాలకుల వైఖరిపై పట్టణ ప్రజలు తీవ్ర విస్మయం వ్యక్తం చేస్తున్నారు. బంధువుల దహన సంస్కారాలు చేసేందుకు వెళ్లే తోబుట్టువులు ఇబ్బంది పడేలా సౌకర్యాల లేమి కొట్టొచినట్టు కనపడుతోంది. వర్షాకాలమైతే పరిసరాల్లో కొండ చిలువలు, విషసర్పాలు సంచరించడంతో పాటు ప్రాంగణం బురదమయం కావడంతో మరింత భయాందోళనకు గురయ్యే పరిస్థితి. సాయంత్రం వేళల్లో దహన సంస్కారాలు చేయాలంటే చిమ్మ చీకట్లు ఉండడంతో సెల్‌ఫోన్ల వెలుగులు, లేదంటే సొంతంగా తీసుకువచ్చే ఎమర్జెన్సీ లైట్ల వెలుగుల్లో దహన సంస్కారాలు పూర్తి చేయాల్సిన దుస్థితి.

ప్రహరీ నిర్మించాలి



శ్మశానవాటికలో కనీస మౌలిక సదుపాయాలు లేవు. దహన సంస్కారాలకు వచ్చే బంధువులు ఇబ్బంది పడుతున్నారు. దశ దినకర్మ ప్రక్రియ పూర్తి చేసే వరకు తిప్పలు పడాల్సిందే. శ్మశాన వాటికలకు ప్రభుత్వం ప్రత్యేక నిధులు కేటాయించాలి. స్థలం కబ్జా కాకుండా ప్రహరీ నిర్మించాలి. – ఠాకూర్ కిషన్‌సింగ్, స్థానికుడు

అపరిశుభ్రంగా ప్లాట్‌ఫాం



హిందూ శ్మశాన వాటికలో శవాలను దహనం చేసే ప్లాట్‌ఫాం పూర్తిగా పిచ్చి మొక్కలతో అపరిశుభ్రంగా ఉంది. కనీసం ప్రాంగణంలో స్నానం చేయడానికి కుళాయి లేకపోవడంతో ప్రధాన రహదారి పక్కన ఉన్న కుళాయి వద్ద స్నానం చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. దీంతో మహిళలు అసౌకర్యానికి గురవుతున్నారు. – అరుముళ్ల కనకపాల్, స్థానికుడు

సౌకర్యాలు కల్పించాలి



వైకుంఠధామాల ప్రాంగణంలో కనీస సౌకర్యాలు కల్పించాలి. కొన్ని ప్రాంతాల్లోని శ్మశాన వాటికల్లో అందమైన పూల మొక్కలు, స్నానం చేయడానికి ప్రత్యేక స్నానపు గదులు, బెంచీలు, ప్రత్యేక షెడ్లు ఉన్నాయి. దహన సంస్కారాలకు వచ్చే వారికి కనీస సౌకర్యాలు ఏర్పాటు చేయాలి. – తాటిపెల్లి కృష్ణమూర్తి, స్థానికుడు

ఘనంగా గ్రామదేవత విగ్రహాల ప్రతిష్ఠాపన


పూజల్లో పాల్గొన్న రాజ్‌ఠాకూర్ మక్కాన్‌సింగ్

ఫెర్టిలైజర్‌సిటీ: రామగుండం కార్పొరేషన్ 14వ డివిజన్ ఎల్కలపల్లిగేట్‌లో అర్చకులు రాపల్లి రాజేశ్వరిశర్మ ఆధ్వర్యంలో భూలక్ష్మి, మహాలక్ష్మి, బొడ్రాయి విగ్రహాల ప్రతిష్ఠాపన ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు రాజ్‌ఠాకూర్ మక్కన్‌సింగ్ పూజల్లో పాల్గొన్నారు. బొడ్రాయి ప్రతిష్ఠాత్మక కమిటీ సభ్యులు ఆయనను సన్మానించారు. అనంతరం గ్రామస్తులతో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. 14వ డివిజన్ కాంగ్రెస్ ఇన్‌చార్జి బూర్ల శ్రీనివాస్, 43వ డివిజన్ కార్పొరేటర్ ముస్తఫా, సోషల్ మీడియా ఇన్‌చార్జి ధూళికట్ట సతీశ్, ఎల్కలపల్లిగేట్ కాంగ్రెస్ ఇన్‌చార్జి మానాల ప్రభాకర్, చితకారి సతీశ్, బల్ల నాగరాజు, రామగిరి పటేల్, చిలుముల బాలకృష్ణ, ములుకుంట్ల సతీశ్, దొంత శ్రీనివాస్, ఎండీ గౌస్ పాల్గొన్నారు.

బీజేపీ ఆధ్వర్యంలో సంబరాలు


జెండా ఎగురవేస్తున్న సత్యనారాయణ

గోదావరిఖని: రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని బీజేపీ ఆధ్వర్యంలో సంబరాలు జరుపుకున్నారు. స్థానిక శివాజీనగర్‌లోని పార్టీ కార్యాలయం వద్ద ఆర్టీసీ మాజీ చైర్మన్ సోమారపు సత్యనారాయణ జెండా ఎగురవేశారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. నాయకులు పిడుగు క్రిష్ణ, సోమారపు లావణ్య, వడ్డేపల్లి రాంచందర్, దుబాసి లలిత, కుసుమకుమారి, మామిడి రాజేశ్, మంచికట్ల భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

రహదారిపై తాగునీటి పైపులైన్ లీకేజీ


లీకేజీ అవుతున్న నీరు

కమాన్‌పూర్: మండలంలోని సిద్దిపల్లెలో తాగునీటి పైపులైన్ లీకేజీ కావడంతో తాగునీరు కలుషితం అవుతోంది. కొన్నినెలల నుంచి పైపులైన్ లీకేజీ అయినా మరమ్మతు చేయడం లేదని వాపోతున్నారు. లీకేజీ నీటితో రహదారిపై గుంత ఏర్పడి వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. పైపులైన్ లీకేజీ సరి చేసి గుంతను పూడ్చివేయాలని వాహనదారులు కోరుతున్నారు.

ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చలేదు


ధర్మారం: క్షీరాభిషేకం చేస్తున్న నాయకులు

ధర్మారం: రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చలేదని కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు లక్ష్మణ్‌కుమార్ ఆరోపించారు. రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని ధర్మారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధినేత సోనియాగాంధీ చిత్రపటానికి శుక్రవారం క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా లక్ష్మణ్‌కుమార్ మాట్లాడుతూ రాష్ట్రం ఏర్పడిన తర్వాత అధికారంలోకి వచ్చిన టీఆర్‌ఎస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేసిందని ఆరోపించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా మాటలతో ప్రజలను మభ్యపెడుతున్నారని ఆయన విమర్శించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ బ్లాక్ 2 అధ్యక్షుడు కోమటిరెడ్డి రవీందర్‌రెడ్డి, యూత్ మండల అధ్యక్షుడు మహిపాల్, నాయకులు అశ్రఫ్, స్వామి, రుప్లానాయక్, అశోక్, చుక్కానాయక్, మల్లారెడ్డి, తిరుపతి, మహేశ్ పాల్గొన్నారు.

సోనియాగాంధీతోనే స్వరాష్ట్ర కల


ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు

మంథని: స్వరాష్ట్ర కలను నిజం చేసిన ఘనత సోనియాగాంధీకే దక్కుతుందని ఏఐసీసీ కార్యదర్శి, మంథని ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు అన్నారు. రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సోనియాగాంధీ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. మంథని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎదుట ఉన్న కాంగ్రెస్ ఆధ్వర్యంలో జాతీయ జెండా ఎగురవేశారు. అక్కడి నుంచి అంబేడ్కర్ చౌరస్తా వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి, పలువురు కళాకారులను సన్మానించారు. కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సెగ్గెం రాజేశ్, కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర కోఆర్డినేటర్ శశిభూషణ్ కాచే పాల్గొన్నారు.

అభివృద్ధికి రోల్ మోడల్ తెలంగాణ


నివాళి అర్పిస్తున్న ఎమ్మెల్యే కోరుకంటి చందర్

గోదావరిఖని: గడిచిన తొమ్మిదేళ్లలో అభివృద్ధికి రోల్ మోడల్‌గా రాష్ట్రం నిలిచిందని బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు, రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు. రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని దశాబ్ది ప్రగతి యాత్రను యాత్రను ప్రారంభించారు. జీడీకే–5 ఓసీపీ ఆవరణలోని అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి జాతీయ జెండా ఎగురవేశారు. అనంతరం స్థానిక ప్రధాన చౌరస్తాలోని అమరవీరుల స్థూపానికి నివాళి అర్పించారు. టీబీజీకేఎస్ కార్యాలయంలో జాతీయ జెండా ఎగురవేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సమైక్యపాలనలో రాష్ట్రానికి తీరని అన్యాయం జరిగిందన్నారు. ప్రస్తుతం దేశానికి రాష్ట్రం ఒక దిక్సూచి, రోల్‌మోడల్‌గా నిలుస్తోందన్నారు. ఉద్యమంలో కార్మికులు చేపట్టిన సకల జనుల సమ్మె కీలకమైన పాత్ర పోషించిందని గుర్తు చేశారు. వేర్వేరుగా జరిగిన కార్యక్రమాల్లో నగర మేయర్ బంగి అనిల్‌కుమార్, డిప్యూటీ మేయర్ అభిషేక్‌రావు, టీబీజీకేఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెంగర్ల మల్లయ్య బీఆర్‌ఎస్ రాష్ట్ర కార్యదర్శి మూల విజయారెడ్డి, మున్సిపల్ కమిషనర్ సుమన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

పాదయాత్ర ద్వారా పర్యటన

దశాబ్ది ప్రగతి యాత్రను పురస్కరించుకుని రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ పాదయాత్ర ద్వారా 33వ డివిజన్‌లో పర్యటించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ పాదయాత్ర ద్వారా తిరుగుతూ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న పథకాలను వివరించారు. ఆయన వెంట డిప్యూటీ మేయర్ నడిపల్లి అభిషేక్‌రావు, కార్పొరేటర్ దొంత శ్రీనివాస్ ఉన్నారు.

రాష్ట్రం వచ్చాకే నిండుకుండలా గోదావరి


కోల్‌సిటీ: జెండావిష్కరణలో మేయర్

కోల్‌సిటీ: రాష్ట్రం వచ్చాకే గోదావరి నది ఎండాకాలంలో కూడా నిండుకుండలా ఉందని రామగుండం నగరపాలక మేయర్ డాక్టర్ బంగి అనిల్‌కుమార్ అన్నారు. రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని నగరపాలక సంస్థలో శుక్రవారం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. డిప్యూటీ మేయర్ నడిపల్లి అభిషేక్‌రావు, మున్సిపల్ కమిషనర్ సుమన్‌రావు, కార్పొరేటర్లు, డిప్యూటీ కమిషనర్ నారాయణరావు, ఎస్‌ఈ చిన్నారావు, ఈఈ సుచరణ్, సూపరింటెండెంట్ మనోహర్ పాల్గొన్నారు. రామగుండం నగరపాలక సంస్థ కార్యాలయ భవనం, ప్రధాన కూడళ్లను సిరీస్ బల్బులతో అందంగా అలంకరించారు. దశాబ్ది ఉత్సవాల లోగో, సీఎం కేసీఆర్ చిత్రపటం ఉన్న స్కై బెలూన్‌ను నగరపాలక సంస్థ కార్యాలయంపై ఎగురవేశారు.

సకలజనుల సంక్షేమమే కాంగ్రెస్ లక్ష్యం


మాట్లాడుతున్న ఎంఎస్ రాజ్‌ఠాగూర్

గోదావరిఖని: సకలజనుల సంక్షేమమే కాంగ్రెస్ లక్ష్యమని కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు ఎంఎస్ రాజ్‌ఠాగూర్ పేర్కొన్నారు. రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం స్థానిక ప్రధాన చౌరస్తాలో పార్టీ ఆధ్వర్యంలో దశాబ్ది వేడుకలు ఘనంగా నిర్వహించారు. రాష్ట్రం ప్రకటించిన పార్టీ అధినేత సోనియాగాంధీ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రత్యేక రాష్ట్ర సాధనలో సకలజనుల పోరాటం మరువలేనిదన్నారు. సింగరేణి కార్మికుల 45రోజుల సమ్మె చరిత్రలో నిలిచిందని కొనియాడారు. ప్రత్యేక రాష్ట్రంలో ప్రజలకు ఒరిగిందేమీ లేదని ఆరోపించారు. రానున్న రోజుల్లో కాంగ్రెస్‌కు అవకాశం ఇవ్వాలని, పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే అమరుల కుటుంబాల్లో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగంతో పాటు, నెలకు రూ.25వేల పెన్షన్ ఇస్తామన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గ సీనియర్ నాయకులు, కార్పొరేటర్లు, వివిధ మండలాల అధ్యక్షులు, నాయకులు పాల్గొన్నారు.

సోనియాగాంధీ చిత్రపటానికి క్షీరాభిషేకం


రామగుండం: క్షీరాభిషేకం చేస్తున్న నాయకులు


క్షీరాభిషేకం చేస్తున్న జనక్‌ప్రసాద్

రామగుండం: కాంగ్రెస్ అధినేత్రి సోనియాగాంధీ చిత్రపటానికి శుక్రవారం రామగుండం పట్టణంలో పార్టీ శ్రేణులు క్షీరాభిషేకం చేశారు. అంతర్గాం మండల కేంద్రంలో కాంగ్రెస్ శ్రేణులు జాతీయ పతాకావిష్కరణ చేశారు. పార్టీ కార్పొరేటర్ ముదాం శ్రీనివాస్, పట్టణ అధ్యక్షుడు ఈదునూరి హరిప్రసాద్, బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు పెండ్యాల మహేశ్, బొద్దుల శంకర్, సిరిశెట్టి సతీశ్, మోయిన్, అప్సర్, సాదు రమేశ్, బల్వాన్‌సింగ్, సింగం కిరణ్‌కుమార్ గౌడ్, పెంద్రు హన్మాన్‌రెడ్డి, ఉరిమెట్ల రాజలింగం, ఇండిబిల్లి విజయ్, గజ్జెల నాగరాజు, అప్పాల రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

ఐఎన్‌టీయూసీ ఆధ్వర్యంలో..

గోదావరిఖని: పట్టణంలో ఐఎన్‌టీయూసీ ఆధ్వర్యంలో స్థానిక యూనియన్ కార్యాలయంలో ఆవిర్భావ దినోత్సవం నిర్వహించారు. ఈసందర్భంగా యూనియన్ సెక్రటరీ జనరల్ జనక్‌ప్రసాద్ జెండా ఎగురవేశారు. కాంగ్రెస్ అధినేత్రి సోనియాగాంధీ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. కార్యాక్రమంలో నాయకులు సదానందం, ధర్మపురి, లక్ష్మీపతిగౌడ్, వికాస్‌కుమార్, శ్రీనివాస్, పోచయ్య తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయానికి భూదానం


రిజిస్ట్రేషన్ చేసిన డాక్యుమెంట్‌తో కార్యదర్శి, దాత

ధర్మారం: మండలంలోని బొమ్మారెడ్డిపల్లి గ్రామానికి చెందిన పుస్కూరి నర్సింగరావు ధర్మారం గ్రంథాలయశాఖ భవన నిర్మాణం కోసం రూ.30 లక్షల విలువైన గుంటన్నర భూమిని దానం చేశారు. ఈ భూమికి సంబంధించి శుక్రవారం జిల్లా గ్రంథాలయ కార్యదర్శికి దాత నర్సింగరావు సుల్తానాబాద్ సబ్‌రిజిస్ట్రేషన్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్ చేయించారు. ప్రస్తుతం శిథిలావస్థలో ఉన్న ఈ భవనాన్ని తొలగించి నూతన భవనం నిర్మించనున్నారు. స్థలం అందజేసిన నర్సింగరావును పలువురు అభినందించారు.

ఛత్రపతి శివాజీ పట్టాభిషేకం


పట్టాభిషేకంలో పాల్గొన్న నాయకులు

పెద్దపల్లిరూరల్: పట్టణంలోని వేంకటేశ్వరస్వామి ఆలయంలో శుక్రవారం ఛత్రపతి శివాజీ పట్టాభిషేక కార్యక్రమం నిర్వహించారు. నాయకులు శివంగారి సతీశ్, హరీశ్, శ్రావణ్, మహేశ్, తిరుమల్, అఖిల్, రాకేశ్, వేణు, రమేశ్, పవన్ పాల్గొన్నారు.

ముగిసిన బీరన్న పట్నాలు

ఎలిగేడు: మండలంలోని ధూళికట్టలో కుర్మ, యాదవ సంఘం ఆధ్వర్యంలో జరుగుతున్న బీరన్న పట్నాల ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారంరోజులుగా కొనసాగిన ఈ ఉత్సవాలు ముగిసినట్లు నిర్వాహకులు తెలిపారు. ఉత్సవ కమిటీ అధ్యక్షుడు తిరుపతి, రాజయ్య, బీరయ్య, భీరయ్య, చంద్రయ్య, ఓదెలు, శ్రీను, కొమ్మ మల్లేశం, మాజీ ఎంపీటీసీ కొమురయ్య, మాజీ ఉపసర్పంచ్ చంద్రయ్య పాల్గొన్నారు.